01 page 23_01 page 23.qxd 22-03-2026 PM 10:51 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
23 మార్చి 2026 సోమవారం పేజీలు 4

# శ్రీశైలం మల్లన్నకు రికార్డు స్థాయిలో.. ఆదాయం..!






: 30 రోజుల్లో రూ.7.19 కోట్లు

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి22, ప్రభాతవార్త :** అష్టదశ శక్తిపీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మల్లన్నకు రికార్డు స్థాయిలో ఆదాయం పెరిగింది. శ్రీశైలదేవస్థానంకు భక్తుల నుండి గత 30 రోజుల్లో హుండిల ఆధాయం రూ.7,19,58,064/-ల నగదు భక్తుల నుండి రాబడిగా లభించింది. శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దర్శనార్థం భక్తుల సంఖ్యా పెరగడంతో దేవస్థానం నిత్యం రద్దిని తలపిస్తుంది. ఈక్రమంలోనే దేవస్థానంకు దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. దేవస్థానం హుండిల లెక్కింపుల్లో బంగారు, వెండి కూడా లభిస్తుండగా విదేశీ కరెన్సి కూడా పెద్ద మొత్తంలో లభిస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా హుండిల ఆదాయం పెరగడంతో దేవస్థానం హర్షించదగ్గ విషయం.

# అభివృద్ధి పనులకు శ్రీకారం : మంత్రి బీసి

- రూ. కోట్ల అభివృద్ధి పనులు
- రోడ్ షోలో ప్రజలకు అభివాదం





**బనగానపల్లె, మార్చి 22 ప్రభాత వార్త :** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన మంత్రికి స్థానిక మాజీ ఎంపీపీ అంబాల రామకృష్ణారెడ్డి ప్రజలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రచార రథంపై నుంచి రోడ్ షో నిర్వహిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. మంత్రి రూ. 97.70 లక్షల వ్యయంతో 150 కిలోలీటర్ల సామర్థంతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ (ఓహెచ్ఎస్ఆర్)ను ప్రారంభించారు. అలాగే బీసీ కాలనీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఇజీఎస్) ద్వారా రూ. 20 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రెయిన్లతో కూడిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం డీఎంఎఫ్ నిధులతో పలుకూరులో రూ. 17 లక్షలతో రామాలయం వద్ద, రూ. 19 లక్షలతో వీరభద్ర స్వామి దేవాలయం వద్ద నిర్మించిన రెండు సీసీ రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలోనే రూ. 20 లక్షలు, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించిన మరో రెండు సీసీ రోడ్లను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మోలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. గత 20 నెలల్లోనే పలుకూరు గ్రామంలో సుమారు రూ. 4.35 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో రూ. 1.57 కోట్లతో గ్రామ అభివృద్ధి చేపట్టిన ఘనత తమదేనని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఉంచి విజయం అందించిన ప్రజల రుణం తీర్చుకుంటున్నామని, "సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఉగాది సందర్భంగా యువత, నిరుద్యోగుల కోసం 10 వేల ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేశామని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 3000 నుంచి రూ. 6000కు పెంచినట్లు, "దివ్యాంగ శక్తి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు వివరించారు. పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజు, డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ, తహసీల్దార్ బత్తుల నారాయణ రెడ్డి, మధుసూదన్ గుప్తా, పంచాయతీరాజ్ డీఈ నాగ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ గ్రామపంచాయతీ ఈవో బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి, ఎస్సై భూపాలుడు, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, కరెంట్ ఏఈ గజ్జప్ప పోలీసులు, అన్ని శాఖల అధికారులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గ్యాస్ ప్రత్యామ్నయంపై.. దృష్టి పెట్టండి..!

- ఇండక్షన్, సోలార్, ఎలక్ట్రిక్ కుక్కర్ల వినియోగించండి
- గ్యాస్ వినియోగం తగ్గించే దిశగా చర్యలు
- ప్రత్యామ్నాయ వంట పరికరాలపై సమగ్ర ప్రణాళిక సిద్ధం
- సరఫరా, ధరలు, బడ్జెట్ వివరాలపై నివేదికకు ఆదేశాలు





**కర్నూలు, మార్చి 22, ప్రభాతవార్త :** జిల్లాలో గ్యాస్ వినియోగాన్ని తగ్గించి ఇండక్షన్ స్టవ్‌లు, సోలార్ కుక్కర్లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు వంటి ప్రత్యామ్నాయ వంట పరికరాలను ప్రజలు విస్తృతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయం నుండి డివిజన్, మండల స్థాయి అధికారులతో ఎల్పిజి గ్యాస్ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్యాస్ కొరత పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజల అవసరాలను తీర్చేందుకు ఇండక్షన్ స్టవ్‌లు, సోలార్, ఎలక్ట్రిక్ కుక్కర్ల సరఫరా సామర్థంపై ముందస్తు ప్రణాళిక ఉండాలని సూచించారు. హైదరాబాద్, బెంగళూరులో ఉన్న తయారీ సంస్థలు మరియు వాటి సరఫరా వివరాలను సేకరించాలని కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజకు ఆదేశించారు. జిల్లాలో ఇంటింటికీ పైప్‌లైన్ గ్యాస్ సరఫరా వ్యవస్థ లేనందున ప్రత్యామ్నాయ పద్ధతులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉందన్నారు. గతంలో వంట ఇంధనంగా వినియోగించిన కిరోసిన్ స్టవ్‌లకు సంబంధించిన డేటాను కూడా సేకరించాలని సూచించారు. భవిష్యత్తులో ప్రభుత్వం కిరోసిన్ సరఫరా చేపట్టే పరిస్థితి వస్తే అవసరమైన సమాచారం సిద్ధంగా ఉండాలని తెలిపారు. గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు సోలార్, ఎలక్ట్రిక్ కుక్కర్లు, ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీపై ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌కు సూచించారు. అలాగే ప్రస్తుత గ్యాస్ సరఫరా, కొరత పరిస్థితి, తీసుకుంటున్న చర్యలు, పరికరాల ధరలు, లభ్యత, అవసరమైన బడ్జెట్ వివరాలను సమగ్రంగా సమీకరించి రాబోయే సమావేశానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వంట గ్యాస్ పొదుపు మార్గాలు, ప్రత్యామ్నాయ పద్ధతులపై వివరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డీపీఓ భాస్కర్, డీసీఎస్ఓ రాజా రఘువీర్, ఆర్డీవో సందీప్ కుమార్, ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ డానియల్, ఫుడ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్ఓ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని సందర్శించిన.. రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్



**కర్నూలు హాస్పిటల్ మార్చ్ 22 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి ఎస్. సావిత్రి (అడ్వకేట్) ఆదివారం ఉదయం స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు వార్డులను ఆమె స్వయంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా ఆసుపత్రిలో పేదలకు అందుతున్న ఉచిత వైద్య సేవలు, మందుల లభ్యత, మోలిక వసతుల పరిస్థితిపై ఆమె ప్రత్యేకంగా దృష్టి సారించారు. రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న చికిత్స, సేవల నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతున్నాయనే అంశంపై ఆమె ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా. ఎం.వి. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్లు సావిత్రి భాయి, గౌరీ, హెచ్‌డీఎస్ సభ్యుడు పి.టి. సాయి ప్రదీప్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శిథిలావ్థకు చేరుకున్న ట్యాంకును పరిశీలించిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు, మార్చి 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న ట్యాంక్ మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, గ్రామ నాయకులు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య దృష్టికి తీసుకురావడంతో ఆయన ఆదివారం ట్యాంక్‌ను పరిశీలించారు. ట్యాంక్ నిర్మాణానికి అన్ని చర్యలు తీసుకుంటామని గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా సహాకారం అంధిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన వీరం రాములమ్మ రూ.45,527, ఎం.సుధాకర్‌రెడ్డి రూ.47,967 ల చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సి.ఎం.రిలీఫ్ ఫండ్‌ను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని, కూటమి ప్రభుత్వం వైద్య, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మాంద్ర సురేంధ్రనాథ్‌రెడ్డి, ఎంపిటిసి సుజాత, నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, సుందర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నల్లమలలో ఉచ్చులో.. పెద్దపులి..!?

: 15 రోజుల తర్వాత ఉచ్చుతో తిరుగుతున్న పెద్దపులి..?
: వన్యప్రాణులకు పొంచి ఉన్న పెను ప్రమాదం
: గాలిలో దీపంలా వన్య ప్రాణుల సంరక్షణ
: ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన పెద్దపులి ఉచ్చుపై అటవీ శాఖ అప్రమత్తం



**ఆత్మకూరు మార్చి 22 ప్రభాతవార్త :** దేశంలోనే నల్లమల అడవులు అంటేనే ఎంతో ప్రసిద్ధి గాంచింది అడవుల్లో ఎన్నో రకాల వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీశాఖ అధికారులు 24 గంటలు విధి నిర్వహణలో నిమగ్నమై ఉంటారు అడవి సంపద స్మగ్లర్ల వేట, వేటగాళ్ల ఉచ్చుల్లో వన్యప్రాణులు పడకుండా సంరక్షణ చేయాల్సిన బాధ్యత అటవీ శాఖ ఉన్నత అధికారులపై ఎంతైనా ఉంది లక్షల హెక్టార్లలో నల్లమల అడవి ప్రాంతం విస్తరించి ఉండడంతో ఏదో ఒకచోట అనుమానాస్పదంగా, లేక వేటగాళ్ల ఉచ్చులకు, స్మగ్లర్ల చేతిలో పెద్దపులి మృత్యు ఘోష పడుతూనే ఉన్నాయి శ్రీశైలం నాగార్జునసాగర్ గుండ్ల బ్రహ్మేశ్వర పెద్దపులుల అభయరన్యంలో ఆదివారం నల్లమల్ల అడవిలో ఓ పెద్ద పులికి ఉచ్చుపడి..!? మృతి చెందిందా.. లేక..? ప్రాణాలతో ఉచ్చుతో మెడకు కొట్టుమిటాడుతున్న విషయాన్ని అటవీశాఖ అధికారులు గుర్తించిన పెద్దపులి ఉచ్చు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది నిజంగా నల్లమల అడవి ప్రాంతంలో ఆ పెద్దపులికి ఉచ్చు పడిందా లేక స్మగ్లర్లు వేట కొనసాగిస్తున్నారా అనే విషయం తెలియాల్సి ఉంది 15 రోజుల తర్వాత ఉచ్చుతో తిరుగుతున్న పెద్దపులి ఆచూకిని గుర్తించిన అటవీ శాఖ అధికార యంత్రాంగం అప్రమత్తమైనట్లు విశ్వనీయవర్గా సమాచారం పెద్ద పులుల అభయఅరణ్యంలో వన్యప్రాణుల సంరక్షణ గాలిలో దీపంలా మారిందని చెప్పవచ్చు ఒకవైపు కారుసిచ్చుల నల్లమల లో అగ్ని ప్రమాదం వన్యప్రాణు లకు నిలకడ లేని భగభగ మండుతున్న అడవిలో అగ్ని గుండం పరుగులు తీస్తున్న పెద్దపులికి ఏ క్షణమైన ప్రమాదం పొంచి ఉందని చెప్పవచ్చు వన్యప్రాణుల కోసం వేటగాళ్ల ఉచ్చులు వేశారా...!? లేక స్మగ్లర్లు అడవిలోకి ప్రవేశించి పెద్దపులి టార్గెట్ చేశారా అనే విషయం తెలియాల్సి ఉంది అభయారణ్యంలో ఉచ్చుకు పెద్దపులి మరణాలకు అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణంగా అభయారణ్యంలో ఉచ్చులో పడిన పెద్దపులి ఈ మధ్య కాలంలో అటవీ శాఖ అధికారులకు సర్వ సాధారణం అయింది ఒకప్పుడు పెద్దపులి మరణించింది అంటే దాని వెనక ఉన్న అసలు సంఘటనలను వెలికి తీసి ముద్దాయిలు దొరికేంతవరకు నిద్ర ఆహారము వదిలి అటవీశాఖ అధికారులు తమదైన శైలిలో విచారణ చేపట్టేవాళ్ళు రోజులు మారే కొద్దీ అటవీశాఖ అధికారులలో చేర్పులు మార్పులు రావడంతో నిర్లక్ష్య ధోరణిలో ఎన్నో పెద్దపులులు మృత్యుఘోష పడుతున్న సంఘటనలు నేటికీ నల్లమల్లలో కొనసాగుతూనే ఉన్నాయి ఏది ఏమైనప్పటికీ ఉచ్చులో పడిన పెద్దపులి ఆచూకీ కోసం అటవీ శాఖ ఉన్నతాధికారులు రంగంలోకి దిగి పరుగులు పెట్టినట్లు సమాచారం..

• వివరాలు 2లో

# ముగ్గురు మిత్రుల.. అమరత్వం..!

: యువతకు స్ఫూర్తిదాయకం..
: నేడు భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల వర్ధంతి



**కర్నూలు మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి :** భారత స్వాతంత్ర సమరయోధుడు, విప్లవ వీరుడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లతో కలిసి 1931 మార్చి 23న లాహోర్ జైలులో ఉరితీయబడ్డారు. సాండర్స్ హత్య మరియు అసెంబ్లీ బాంబు కేసులో 23 ఏళ్లకే ఉరికొయ్యను ముద్దాడిన ఆయన, దేశభక్తికి, త్యాగానికి ప్రతీకగా నిలిచారు. ప్రతి సంవత్సరం మార్చి 23న ఈ అమరవీరుల దినోత్సవాన్ని (షహీద్ దివాస్) దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. లాహోర్ కుట్ర కేసులో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లకు ఉరిశిక్ష విధించబడింది. వాస్తవానికి మార్చి 24న ఉరితీయాల్సి ఉండగా, జనంలో అలజడి రేగుతుందనే భయంతో బ్రిటిష్ ప్రభుత్వం ఒక రోజు ముందుగానే, మార్చి 23 సాయంత్రం 7:30 గంటలకు ఉరితీసింది. లాహోర్ జైలులో ఉరితీసిన తర్వాత, పోలీసులు వారి మృతదేహాలను ఎవరికీ తెలియకుండా హుస్సైన్‌వాలా వద్ద సట్లెజ్ నది ఒడ్డున దహనం చేశారు. ఆతర్వాత వారి భస్మాన్ని నదిలో కలిపేశారు. "ఇంక్విలాబ్ జిందాబాద్" (విప్లవం వర్ధిల్లాలి) అనే నినాదంతో, దేశ యువతలో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన వీరుడు భగత్ సింగ్. తన మరణం దేశంలో స్వాతంత్ర్య పోరాటాన్ని మరింత..

• వివరాలు 2లో

# శ్రీశైలక్షేత్రంలో.. భక్తుల రద్ది



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి22, ప్రభాతవార్త :** శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయ క్యూలైన్లన్ని నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో నిండుకున్నాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం అలస్యంగా సాగుతుంది. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.

# మహానందిలో.. భక్తుల రద్దీ



**మహానంది, మార్చి 22, ప్రభాతవార్త:** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తు రద్దీ కొనసాగుతుంది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కన్నడభక్తులతో పాటు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు ఆదివారం ఉదయం క్షేత్రానికి చేరుకున్నారు. పుణ్య కోనేర్లలో భక్తులు స్నానాలు చేసి శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి అదేశాల మేరకు ఉచిత ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.

# లోక కల్యాణం కోసం పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి22, ప్రభాతవార్త :** పౌర్ణమి మరియు ఆదివారాన్ని పురస్కరించుకొని దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# ఎమ్మిగనూరులో అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు రంగం సిద్ధం..!

: ఏకగ్రీవ ఉత్సవ కమిటీ ఎన్నిక



**ఎమ్మిగనూరు టౌన్,మార్చి 22, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణంలో భారీ స్థాయిలో ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 14న వేలాది మంది ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించనున్న ఈ వేడుకలకు సంబంధించి ఆదివారం స్థానిక కెవిపిఎస్ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ యస్. దేవ సహాయం, కోర్ కమిటీ సభ్యులు ఎల్.ఐ.సి. పరిగెల భాస్కర్, జి. ఆనంద్ చైతన్య మాదిగ, కదిరికోట ఆదెన్న, టీచర్ ఆరెకంటి భాస్కర్ లు ఆధ్వర్యం వహించారు. సమావేశంలో 2026 సంవత్సరానికి గాను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని అందరూ కలసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా బుడగ జంగం సామాజిక వర్గానికి చెందిన ఎర్రకోట గ్రామ నివాసి డాక్టర్ సంకుల మహాలింగప్పను ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్‌లుగా హెల్త్ డిపార్ట్‌మెంట్ సూపర్‌వైజర్ యం. సురేష్ వరప్రసాద్ మరియు ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన కలుగొట్ల గ్రామ నివాసి మాల రాజా రమేష్‌లను ఎంపిక చేశారు. ఇక కమిటీ సభ్యులుగా డాక్టర్ డి. బాలయ్య, టీచర్ ఎరుకల కృష్ణ, బుడగ జంగం రుద్రాక్షల పెద్దయ్య, యస్. రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని, కనకవీడు రాజు, బుడగ జంగం రుద్రాక్షల దస్తగిరి, గంజహళ్లి మహదేవ్ మాదిగ, సుమాల అంతోని, ముగతి నరసన్న, గుడికల్ స్వామి దాసు, సప్పోగు తిమ్మన్న, గంధాలం దుబ్బన్న, దళిత చర్మకారుల ప్రతినిధిగా సుమాల రాజు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక నాయకుడు అల్వాల నాగరాజు, గోనెగండ్ల డప్పు కళామండలి కరుణాకర్ తదితరులను ఎన్నుకున్నారు. కమిటీ ఎన్నిక అనంతరం సభ్యులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అంబేద్కర్ జయంతి వేడుకలను సామాజిక ఐక్యతకు ప్రతీకగా భారీ స్థాయిలో నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హాలహర్వి దావీదు, ఆర్ బి సూపర్‌వైజర్ కె. తిమ్మాపురం ప్రభు కుమార్, బుడగ జంగం నాయకులు రుద్రాక్షల బజారి, మాజీ కౌన్సిలర్ ఇప్పే నరసప్ప, కలుగొట్ల బుడగ జంగం నడిపన్న, ముగతి సోమన్న, దేవెబెట్ట హనుమంతు, బనవాసి జయపాల్, సోగనూరు రాముడు, మాచాపురం మాల గంగన్న, కంబళ దిన్నె శ్యాంసోను, బొంబాయి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లెలో 24న పెన్షనర్స్ సంఘం సర్వసభ్య సమావేశం..

**బనగానపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :** బనగానపల్లె డివిజన్ స్థాయి పెన్షనర్స్ సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 24వ తేదీ మంగళవారం ఉదయం 9.30 గంటలకు పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న బీసీ గురెడ్డి సమావేశ మందిరం (షెడ్డు)లో నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సభ్యులకు సన్మానం నిర్వహించనున్నారు. అనంతరం 2026-2029 కాలానికి నూతన కార్యవర్గం ఎన్నికలు చేపట్టనున్నారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 1.00 గంటలకు విందు భోజనం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశానికి సంఘ సభ్యులంతా తప్పనిసరిగా హాజరుకావాలని బనగానపల్లె పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు ఎన్. పక్కిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. శంకర్ రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## నిత్యన్నదాన వితరణకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి 22, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు కర్నూలు వాస్తవ్యులు లక్ష్మయ్య కుటుంబ సభ్యులు రూ.1,00,116/-ల విరాళమును ఆదివారంనాడు ఏఈఓ సి.హెచ్.శ్రీనివాసరెడ్డికి అందజేసారు. అదే విదంగా శ్రీకాళహస్తి వాస్తవ్యులు కె.వెంకటసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు రూ.1,00,116/-ల విరాళమును పర్యవేక్షకుడు కె.అయ్యన్నకు అందజేసారు. ఇరువురు దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.



## మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి వ్యాఖ్యలు సిగ్గుచేటు

– పిల్లలకు క్షమాపణలు చెప్పాలి – ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు



**ఆదోనిలీగల్, మార్చి 22, ప్రభాతవార్త;** గరికపాటి నరసింహారావు పేద పిల్లలకు అందించే మధ్యాహ్న భోజన పథకంపై అహంకారపు అక్కసు వెళ్లగక్కడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని, ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రవచనాల పేరుతో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం అవమానీయమన్నారు. పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని, చదువు మిధ్య అయిపోయిందని అనడం పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనన్నారు. మధ్యాహ్న భోజనం పిల్లలు బడికి వచ్చేందుకు, డ్రాపౌట్ తగ్గేందుకు దోహద పడిందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. విద్యార్థులను శోభనం పెళ్లి కొడుకుతో పోల్చడం విద్యార్థి లోకాన్ని కించపరచడం, భారతదేశంలో 84 శాతం మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్నారన్నారు. కోడిగుడ్డును దానిని గాడిద గుడ్డు అని సంబోధించడం ఆకలిని కించపరచడమేనన్నారు. విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, దానిన్ని బిచ్చం అని పిలవడం సిగ్గు చేటన్నారు. గరికపాటి వ్యాఖ్యలు కనీస విజ్ఞత లేనివని, ఏనాడయినా కార్పొరేట్లకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీల గురించి మాట్లాడని గరికపాటి పేద పిల్లలకు అందించే భోజనంపై విషం గక్కడం దుర్మార్గమన్నారు. గరికపాటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని, పిల్లలను అవమానించిన గరికపాటి నరసింహారావు క్షమాపణలు చెప్పాలన్నారు.

## మార్చి 28న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ బుక్కాపురం రాక..

: అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి వస్తున్న మందకృష్ణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..



**వెల్దుర్తి, మార్చి 22,ప్రభాతవార్త :** కర్నూల్ జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని బుక్కాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఈనెల 28న నిర్వహిస్తున్నామని కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రెడ్డి పోగు భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా వెల్దుర్తి స్థానిక కార్యాలయంలో ఆదివారం కరపత్రాలు విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మాజీ మండలాధ్యక్షుడు నాయకంటి గిద్దయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా జిల్లా ఇన్చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు (చిన్న) మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సేవలు మరువలేనివని వారు గుర్తు చేశారు. అదేవిధంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారు వెల్దుర్తి మండలానికి వస్తున్న సందర్భంగా మండలం లో వుండబడే అన్ని గ్రామాలనుండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం, మండలా నాయకత్వం, గ్రామ స్థాయిలో ప్రతి గ్రామం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనీ ఆయనకు ప్రతి గ్రామాల నుండి వేలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాసపోగు బజారు, గిద్దయ్య , ఎంఎస్పి మండల అధ్యక్షులు దేవదానం ,జె.బజారు, మోష, సూరిబాబు, రాంబాబు, వెంకట్రాముడు ,శివన్న తదితరులు పాల్గొన్నారు

## పరాభవనామసంవత్సర 48వ క్యాలెండరు అవిష్కరణ



**కోవెలకుంట్ల, మార్చి 22,ప్రభాతవార్త :** జుత్రిమత ఏకైక గురువు అద్యాత్మి సామ్రాజ్య చక్రవర్థి అచార ప్రబోఓదనంద మోగీశ్వర్ల దివ్య అవిస్సులతో తయారు చేసిన పరాభవ నామ తెలుగు ఉగాది క్యాలెండరు తెలుగు దేశం పార్టి జిల్లా అదికార ప్రతినిధి యన్ఏ గఫూరు అదవిస్కరించారు. ఈకార్యక్రమంలోత్రైత సిద్దాంత ప్రబోద సవా సమిలి ఇందూ జ్ఞాన వేదిక కోవెలకుంట్ల కమిటి అద్యక్షులు యు.జనార్దన్ ఉపాద్యక్షలు ఏరామసుబ్బారెడ్డి యన్.సుబ్బరాయుడు మాదవ, సూర్యుడు, లైన్మెన్ వెంకటసుబ్బయ్య సదాకరు, చౌడయ్య, నాగరాజు.రవికుమారు, పవన్,వెంటకరమణ,లీలావతి రమాదేవి ,సులోచన నాగలోఇమలు పాల్గొన్నారు.

## తువ్వదొడ్డి నుంచి టీడీపీ పార్టీలోకి చేరికలు



**దేవనకొండ, మార్చి 22, ప్రభాతవార్త;** సీఎం చంద్రబాబునాయుడు, ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి చూసి మండలంలోని గుండ్లకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని తువ్వదొడ్డి గ్రామం నుంచి సుమారు 10 వైసీపీ కుటుంబాలు కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యనిర్వహణ కార్యదర్శి గుండ్లకొండ రాందాస్‌గౌడ్, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ సమక్షంలో చేరారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో వారికి టీడీపీ కండువాలు ఆవేసి ఆహ్వానించారు. ఈ చేరికల్లో తువ్వదొడ్డి గ్రామస్తులు చిన్నమద్దిలేటి, సుధాకర్, గంగాధర్, తలారి నరసింహుడు, గువ్వల గంగన్న, మధుసూదన్, చిన్నరామలింగడు, మహేష్ ఆచారి, రామాంజనేయులు ఉన్నారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యనిర్వహణ కార్యదర్శి గుండ్లకొండ రాందాస్‌గౌడ్, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ టీడీపీ పార్టీ గ్రామ స్థాయిలో బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, టీడీపీ నాయకులు మల్లికార్జునగౌడ్, కాకర్ల శాంతికుమార్, నాగరాజుగౌడ్, పొట్లపాడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచిది..



**వెల్దుర్తి, మార్చి 22, ప్రభాతవార్త :** మండువేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచిదని వెల్దుర్తి ఎస్సై నరేష్ అన్నారు. డోన్ రోడ్డులోని ఆటో స్టాండ్ లో బింగి దొడ్డి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కళ్ళె శివన్న ఆదివారం మినరల్ వాటర్ తో చలివేంద్రం ఏర్పాటు చేసి వెల్దుర్తి ఎస్సైను ఆహ్వానించగా ఎస్సై హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. అక్కడికి వచ్చిన వారికి ఎస్ఐ స్వయంగా నీరు పోసి అందించారు. ఈ కార్యక్రమం పై ఆటో డ్రైవర్ శివన్నను ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో బింగిదొడ్డి మహేంద్రరెడ్డి, కల్లె శివన్న, చిన్నారి కార్తికేయ,రాంగోపాల్, బాలు, ఆర్ రాజశేఖర్, లక్ష్మణ కుమార్, మదిలేటి, 108 అంబులెన్స్ పైలట్ ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ బైరి విజయలక్ష్మి



**రుద్రవరం, మార్చి 22, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరంలోని ఎస్సీ కాలనీ చంద్రుని పేటలో తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు రుద్రవరం మేజర్ గ్రామ సర్పంచ్ బైరి విజయలక్ష్మీ, ఆమె భర్త బ్రహ్మం తెలిపారు. ఆదివారం గ్రామంలో ప్రజలకు నీటి సమస్యఉందని తెలుసుకొని కొత్త బోరు వేయించి మోటార్ పైపులను, స్టాటర్‌ను కొనుగోలు చేసి నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందనా న్నరు. ఈగ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దుతామన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం వీధిలైట్లు ప్రతిరోజు పనులు చేయిస్తున్నామన్నారు. ఈపనులన్ని గ్రామ పంచాయితీ కార్యదరి శ వడ్డే రామకృష్ణ పర్యవేక్షణలో చేయించడం జరుగుతుందన్నారు.

# ముగ్గురు మిత్రుల.. అమరత్వం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఉధృతం చేస్తుందని ఆయన నమ్మారు. నేటికీ, భగత్ సింగ్ త్యాగాన్ని స్మరిస్తూ, ఆయన స్వగ్రామం ఖట్కర్ కలాన్‌తో పాటు దేశవ్యాప్తంగా నివాళులు అర్పిస్తారు. ఆయన స్మృతులు ఖట్కర్ కలాన్ సంగ్రహాలయంలో ప్రదర్శించబడుతున్నాయి. భగత్ సింగ్ భారత స్వాతంత్ర సంగ్రామంలో అత్యంత ప్రభావ వంతమైన విప్లవకారులలో ఒకరు. ఆయన జీవితం, పోరాటం మరియు సిద్ధాంతాలు సెప్టెంబర్ 28, 1907న పంజాబ్ (ప్రస్తుతం పాకిస్థాన్)లోని లయల్‌పూర్ జిల్లా, బంగా గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు విద్యావతి మరియు కిషన్ సింగ్ సంధు. ఆయన తండ్రి మరియు బాబాయి అజిత్ సింగ్ ఇద్దరూ స్వాతంత్ర్య సమరయోధులు. లాహోర్‌లోని దయానంద్ ఆంగ్లోవేదిక్ పాఠశాలలో మరియు లాలా లజపత్ రాయ్ స్థాపించిన నేషనల్ కాలేజీలో చదువుకున్నారు. ఆయన నౌజవాన్ భారత్ సభ (1926)ను స్థాపించారు మరియు హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ లో కీలక సభ్యుడిగా ఉన్నారు. లాలా లజపత్ రాయ్ మరణానికి ప్రతీకారంగా బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి. సాండర్స్‌ను కాల్చి చంపారు. ప్రజా వ్యతిరేక చట్టాలకు నిరసనగా బతుకేశ్వర్ దత్‌తో కలిసి ఢిల్లీలోని సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో బాంబులు విసిరారు. ఎవరినీ చంపడం తమ ఉద్దేశ్యం కాదని, "చెవిటివారికి వినిపించేందుకే" ఈ చర్య అని ప్రకటించారు. ఆయన సామ్యవాదం మరియు నాస్తికత్వం వైపు మొగ్గు చూపారు. ఆయన రాసిన "నేను నాస్తికుడిని ఎందుకు? " అనే వ్యాసం చాలా ప్రసిద్ధి చెందింది. ఆయన ప్రాచుర్యంలోకి తెచ్చిన "ఇంక్విలాబ్ జిందాబాద్" (విప్లవం వర్ధిల్లాలి) అనే నినాదం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరి పోసింది. నేను నాస్తికుడిని ఎందుకు?" (వ్యాసం) భగత్ సింగ్ ఈ వ్యాసాన్ని 1930లో లాహోర్ సెంట్రల్ జైలులో రాశారు. తోటి విప్లవకారులు ఆయనను "అహంకారం వల్ల దేవుడిని నమ్మడం లేదు" అని విమర్శించినప్పుడు, దానికి సమాధానంగా ఈ వ్యాసం రాశారు. దేవుడున్నాడనే నమ్మకం మనుషులకు కష్టాల్లో ఓదార్పునిస్తుందని, కానీ తర్కం మరియు సైన్స్ పరంగా చూస్తే దేవుడి ఉనికికి ఆధారం లేదని ఆయన వాదించారు. మనిషి తన సొంత కాళ్లపై నిలబడాలని, మూఢనమ్మకాలను వదిలి విశ్లేషణాత్మక ఆలోచనలు కలిగి ఉండాలని ఆయన కోరుకున్నారు. 116 రోజుల నిరాహార దీక్ష జైలులో ఉన్న భారతీయ రాజకీయ ఖైదీల హక్కుల కోసం భగత్ సింగ్ పోరాడారు. భారతీయ ఖైదీలకు కూడా బ్రిటిష్ ఖైదీలలాగే మంచి ఆహారం, పుస్తకాలు, దినపత్రికలు మరియు గౌరవప్రదమైన వసతులు కల్పించాలని కోరారు. ఈ దీక్ష సమయంలో ఆయన సహచరుడు జతిన్ దాస్ 63 రోజుల తర్వాత మరణించారు. ఇది దేశవ్యాప్తంగా బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలకు దారితీసింది. చివరికి ప్రభుత్వం దిగివచ్చి ఖైదీల నిబంధనలలో మార్పులు చేసింది. అసెంబ్లీలో బాంబు దాడి (ఏప్రిల్ 8, 1929) లో ఎవరినీ చంపడం భగత్ సింగ్ ఉద్దేశ్యం కాదు. కేవలం బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖిపబ్లిక్ సేఫ్టీ బిల్‌ఖి మరియు ఖిట్రేడ్ డిస్ప్యూట్ బిల్‌ఖి వంటి అణచివేత చట్టాలకు నిరసన తెలపడమే ఆయన లక్ష్యం. అసెంబ్లీలో ఖాళీగా ఉన్న చోట బాంబులు విసిరి, అక్కడి నుంచి పారిపోకుండా స్వచ్ఛందంగా లొంగిపోయారు. తద్వారా కోర్టులో తన వాదనను వినిపించి, ప్రజల్లో విప్లవ స్ఫూర్తిని నింపాలనుకున్నారు. భగత్ సింగ్ జైలు నుండి రాసిన లేఖలు మరియు ఆయన చివరి నిమిషాలు అత్యంత భావోద్వేగభరితమైనవి. ముగ్గురు మిత్రుల ఖిఅమరత్వంఖిసుఖ్‌దేవ్ భగత్ సింగ్‌కు అత్యంత సన్నిహితుడు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ లో పంజాబ్ విభాగానికి ఆయనే బాధ్యుడు. సుఖ్‌దేవ్‌ను విప్లవ దళానికి "మెదడు" అని పిలిచేవారు. ఏ పథకాన్ని అయినా చాలా పక్కాగా రూపొందించేవారు. లాహోర్ జైలులో భగత్ సింగ్‌తో కలిసి నిరాహార దీక్షలో పాల్గొని, చివరి వరకు ఆయన వెంటే నిలిచారు. శివరామ్ హరి రాజ్ గురు మహారాష్ట్రకు చెందిన గొప్ప షూటర్ (మార్క్స్ మెన్). సాండర్స్ హత్య కేసులో భగత్ సింగ్‌తో కలిసి పాల్గొన్నారు. ఆయన గురి తప్పేది కాదు. సాండర్స్‌పై మొదటి కాల్పు జరిపింది రాజ్‌గురునే. దేశం కోసం ప్రాణ త్యాగం చేయడంలో భగత్ సింగ్‌తో పోటీ పడేవారు. తన చివరి శ్వాస వరకు భారతాంబ ముద్దుబిడ్డగానే మిగిలారు. భగత్ సింగ్ తన చివరి లేఖ మార్చి 22, 1931 రాశారు. ఉరిశిక్షకు సరిగ్గా ఒక రోజు ముందు, తన సహచరులకు రాసిన లేఖలో "బతకాలనే కోరిక నాకు కూడా ఉంది, అది దాచుకోవాల్సిన అవసరం లేదు. కానీ నేను బందీగా ఉండి బతకాలని అనుకోవడం లేదు." "నా పేరు విప్లవానికి చిహ్నంగా మారింది. నేను ఉరికొయ్యను ముద్దాడుతూ చనిపోతే, నా ఆశయం మరింత బలపడుతుంది. అది బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడిస్తుంది." "నేను నా మాతృభూమి కోసం ప్రాణాలు అర్పిస్తున్నందుకు చాలా గర్వపడుతున్నాను." ఉరి తీయడానికి కొద్ది నిమిషాల ముందు భగత్ సింగ్ లెనిన్ రాసిన పుస్తకాన్ని చదువుతున్నారు. జైలు అధికారి పిలవడానికి వచ్చినప్పుడు, "ఆగు, ఒక విప్లవకారుడు ఇంకో విప్లవకారుడితో మాట్లాడుతున్నాడు" (పుస్తకం చదువుతున్నానని అర్థం) అని సమాధానం ఇచ్చారు. ఉరికొయ్య వద్దకు వెళ్తున్నప్పుడు వారు ఏ మాత్రం భయపడకుండా "ఇంక్విలాబ్ జిందాబాద్", "సామ్రాజ్యవాదం నశించాలి" అని గట్టిగా నినదించారు. ముఖానికి నల్లటి గంతలు కట్టవద్దని కోరుతూ, చిరునవ్వుతో ఉరితాడును తామే మెడకు తగిలించుకున్నారు. ఒకే తాడు ఒకే లక్ష్యం 1931 మార్చి 23 రాత్రి, ఈ ముగ్గురు మిత్రులు ఒకరి చేతులు ఒకరు పట్టుకుని, చిరునవ్వుతో ఉరికొయ్య వద్దకు నడిచారు. చివరి కోరిక ఉరి తీయడానికి ముందు వారు జైలు అధికారులను ఒకటే కోరారు "మా చేతులకు బేడీలు విప్పండి, మేము ఒకరినొకరు కౌగిలించుకోవాలి." ఆ విధంగా ఆ ముగ్గురు వీరులు ఆలింగనం చేసుకుని అమరులయ్యారు. లాహోర్ జైలులో రాజ్ గురు మరియు సుఖ్‌దేవ్‌లతో కలిసి భగత్ సింగ్‌ను ఉరితీశారు. మరణించే సమయానికి ఆయన వయస్సు కేవలం 23 ఏళ్లు. కోర్టు విచారణ సమయంలో తన కొడుకును రక్షించుకోవడానికి తండ్రి కిషన్ సింగ్ చేసిన ప్రయత్నాన్ని భగత్ సింగ్ వ్యతిరేకించారు. "నా తండ్రి పత్రాన్ని కోర్టులో సమర్పించడం నాకు బాధ కలిగించింది. నా ఆశయం ముందు ప్రాణం చిన్నది" అని ఆయన ఒక లేఖలో స్పష్టం చేశారు భగత్ సింగ్ జైలులో ఉన్నప్పుడు దాదాపు 404 పేజీల డైరీ రాశారు. అందులో ప్రపంచ ప్రసిద్ధ మేధావుల (మార్క్స్, ఏంగెల్స్, టెన్నిసన్) కొటేషన్లు రాసుకున్నారు. బ్రిటిష్ పాలనలో భారతీయుల ఆర్థిక స్థితిగతుల గురించి విశ్లేషించారు. "మనిషిని మనిషి దోచుకోని సమాజం" రావాలని కలలుగన్నారు.


# బనగానపల్లెలో ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు

**బనగానపల్లె, మార్చి 22, ప్రభాతవార్త:**
శాలివాహన శకం (క్రీ.శ. 78)ను ప్రారంభించిన మహానుభావుడు శాలివాహన చక్రవర్తి జయంతిని బనగానపల్లె పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రామాలయంలో నియోజకవర్గం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. శాలివాహన చక్రవర్తి క్రీ.శ. 78లో శాలివాహన శకాన్ని ప్రారంభించిన మహోన్నత చక్రవర్తిగా చరిత్రలో నిలిచారు. ఉజ్జయిని మహారాజు విక్రమాదిత్యుడిని యుద్ధంలో ఓడించి దక్షిణ భారతదేశాన్ని పాలించిన శక్తివంతమైన రాజుగా గుర్తింపు పొందారు. భారత ప్రభుత్వం అధికారిక క్యాలెండర్‌గా శాలివాహన శకాన్ని స్వీకరించింది. కొందరు చరిత్రకారులు ఆయనను గౌతమీ పుత్ర శాతకర్ణిగా కూడా పేర్కొంటారు. ఈ



సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దయ్య నియోజకవర్గ శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు కె సురేష్ లు మాట్లాడుతూ, గత ప్రభుత్వం సెప్టెంబర్ 19, 2023న జారీ చేసిన జి.ఓ. నెం. 99 ప్రకారం మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రథమ ఆంధ్ర పాలకుడిగా భావించబడుతున్న శాలివాహన చక్రవర్తి జయంతిని కూడా ప్రస్తుత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. అలాగే, శాలివాహన చక్రవర్తి కీర్తి ప్రతిష్టలు చిరస్థాయిగా నిలిచేలా భారత ప్రభుత్వం తపాలా స్టాంపు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మద్దయ్య, బాబయ్య, సురేష్, నాగరాజు, పాతపాడు మహేష్, శివరామకృష్ణ, సొంగల శంకర్, గోవిదిన్నె సుబ్బయ్య, వెంకటాపురం హరి, ప్రిన్సిపాల్ మద్దిలేటి, లెక్చరర్ నాగరావు, బెజ్జన్న, కోర్టు ఉద్యోగి సుబ్రహ్మణ్యం, నాగశేషు, నాగేంద్ర, వేములపాడు భాస్కర్, ఈశ్వరయ్య, లింగమయ్య, నాగమయ్య, రామసుబ్బయ్య, విజయ్ సాయి, అన్నపూర్ణ, రాజేశ్వరి, శ్వేత, నాగలక్ష్మమ్మ, లక్ష్మీదేవి, మణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కర్నూలు హాస్పిటల్, మార్చ్ 22, ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలోని చిత్తారి వీధి కేశవరెడ్డి పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం నగరంలోని బిఎస్ కళ్యాణమండపంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2016 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన 50 మంది విద్యార్థులు 10 ఏండ్ల తరువాత ఒకరినొకరు కలుసుకుని ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు అప్పటి తమ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పటి ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు శర్మ, మల్లికార్జున తోపాటు మరికొంతమంది ఉపాధ్యాయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మయూర, సీతారామాంజనేయులు, రవళి, విద్యార్థులు హాజరయ్యారు.

# సండే సందడితో ప్రజల్లో ఆనందం

**కర్నూలు మున్సిపల్, మార్చి 22, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వ అదేశానుసారం నిర్వహిస్తున్న హ్యాపి సండే కార్యక్రమ సందడితో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని నగరపాలక డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం డాక్టర్స్ కాలనీలోని సంస్కృతి ఉద్యానవనంలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు, ఉద్యోగులు స్టెప్పులతో అదరగొట్టారు. కార్యక్రమంలో మేనేజరు చిన్నరాముడు, ప్రజారోగ్యధికారి డా. నాగప్రసాద్‌రెడ్డి, డిఈఈ పవన్‌కుమార్‌రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్, డ్యాన్స్ మాస్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి, మోర్చా లకు నూతన కమిటీలు ఏర్పాటు



**పత్తికొండ, మార్చి 22, ప్రబాతవార్త:** బిజెపి మరియు మోర్చాలకు స్తానిక పార్టీ కార్యాలయంలో అధ్యక్షుల నియామకాలను నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు , మండల అధ్యక్షుడు కరణం నరేష్ నూతనంగా ఎంపికైన నాయకులకు నియామక పత్రాలను అందజేశారు. పత్తికొండ మండల ఓబిసి మోర్చా అధ్యక్షుడుగా ఉప్పర రవీంద్రకుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడుగా కరణం శ్రీరాములు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడుగా హారీష్‌నాయక్ ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు బిజెపి సిద్దాంతాలకు కట్టుబడి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్ష:ఏమ పథకాలను గ్రామ స్థాయిలో తీసుకెళ్లడంలో ముందుండి పని చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దండి మల్లికార్జున, స్టేట్ కౌన్సిలింగ్ మెంబరు పూనా మల్లికార్జున, అధికార ప్రతినిధి బ్రహ్మయ్య, ఓబి5సి మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పర్యటించిన సిఐటియు నాయకులు

**కొలిమిగుండ్ల, మార్చి 22, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని సిమెంటు పరిశ్రమ కోసం భూములు కోల్పోయిన రైతులకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించాలని స్థానికంగా ఉన్న నిరుద్యోగయువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఇప్పటికే మామూలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సిఐటియు ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలంలోని నాయునిపల్లి, పెట్నికోట, గోర్‌మాన్‌పల్లి, తుమ్మలపెంట, అంకిరెడ్డి పల్లి, కలవటాల, నందిపాడు గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈపాదయాత్రకు సిఐటియు జిల్లా నాయకులు సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, సిఐటియు నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు పి యేసురత్నం, ఏ నాగరాజు, మనోహర్, ఎల్లయ్య, లక్ష్మణ్, బాల వెంకటలింగం, శివరాం, సుబ్బయ్య, రాం నాయక్, తిరుపతయ్య, నాగవేణి, దావీదు, రేణుకాదేవి, పద్మావతి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి కృషి

**– దేవనకొండ సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్**
**– ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి పోస్టర్లు విడుదల**

**దేవనకొండ, మార్చి 22, ప్రభాతవార్త;**
ప్రజా సంక్షేమం కోసం టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి కృషి చేస్తున్నారని దేవనకొండ సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పల్లెదొడ్డ గ్రామంలో ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి వాల్‌పోస్టర్లను విడుదల చేశరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం టీడీపీ ఇన్‌చార్జి చర్యలు చేపట్టారన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సమస్య, మరుగుదొడ్ల ఏర్పాటుకు నిధులను మంజూరు చేయిస్తున్నారన్నారు. దేవనకొండ మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల ఏర్పాటే లక్ష్యంగా టీడీపీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ముందుకెళ్తున్నారన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తమదృష్టికి తీసుకురావాలని, సమస్యను టీడీపీ ఇన్‌చార్జి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి -ఎస్సై నరేష్



**తుగ్గలి, మార్చి 22, ప్రభాతవార్త:** రౌడీ షీటర్లు పాత కక్షలను విడనాడి4 సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని తుగ్గలి ఎస్సై నరేష్ తెలిపారు. ఆదివారం స్తానిక పోలీసు స్టేషన్ ఆవరణంలో ఆయా గ్రామాలలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్సై మాట్లాడుతు గ్రామాలలో శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యక్తిగత కారణాలతో గానీ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా సహించేది లేదన్నారు. రౌడీషీటర్ల కదలికపై పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుందని, ఏవరైన నిభంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నేర ప్రవృత్తిని వదిలిపెట్టి కుటుంబ సభ్యులతో కలిసి గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కాశీవిశ్వనా3థ్, నారాయణస్వామి, మోహన్ లేపాక్షి, హోంగార్డు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్శిటి విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్యాధారిత శిక్షణ

**కర్నూలు విద్య, మార్చి 22, ప్రభాతవార్తః**
యూనివర్శిటి విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్యాధారిత శిక్షణ అందించాలన్న వీసీ సూచనల మేరకు ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆచార్య వెంకట సుందరానంద్ తెలిపారు. ఐఐటి హైదరాబాద్, ఐఐఐటిడిఎం కర్నూలు సంయుక్త భాగస్వామ్యంలో డ్రోన్ టెక్నాలజీపై రాయలసీమ యూనివర్శిటిలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఈనెల 23 నుంచి 27 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులతో పాటు పరిశ్రమల ప్రతినిధులు ఈకార్య క్రమంలో పాల్గొని సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఐఐటి హైదరాబాద్, ఐఐఐటిడిఎం కర్నూలుకు చెందిన ఆచార్యలు, శాస్త్రవేత్తలు డ్రోన్ టెక్నాలజీపై అవగాహన కల్పించడంతో పాటు శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో పాల్గొనే గిరిజన యువతకు రిజిస్ట్రేషన్ ఫీజులో పూర్తి మినహాయింపు ఉంటుందన్నారు. ఈకార్యక్రమానికి ఐఐటిడిఎం కర్నూలుకు చెందిన డా. కె కృష్ణనాయక్, డా. రవికుమార్, ఈసీఈ విభాగ సమన్వయకర్త బి ఎ శరత్, మనోహర్‌బాబులు సహ సమన్వయకర్తలుగా వ్యవహారిస్తారని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు యూనివర్శిటి వెబ్‌సైట్ దర్శించాలని వివరించారు.

# యువకులు క్రీడల్లో రాణించాలి



**ఆస్పరి, మార్చి 22, ప్రబాతవార్త:**
యువకులు క్రీడల్లో రాణించాలని క్రికెట్ నిర్వాహకులు విరుపాక్షి, రవీంధర్, శ్రీను, రమేష్ అన్నారు. కైరుప్పల గ్రామంలో శ్రీవీరభద్రస్వామి బ్రంహోత్సవాలలో భాగంగా హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 40 జట్లు పాల్గొన్నారు. మొదటి విజేతగా ముగతి గ్రామం జట్టు నిలవగా మొదటి బహుమతి రూ.30 వేలు నరసింహాగౌడ్ అందజేశారు. రెండవ జట్టుగా జూటూరు జట్టు నిలవగా బహుమతి రూ.20 వేలు గ్రామానికి దాసరి రఘు అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు పెద్దలను, తల్లిదండ్రులను, గురువులను గౌరవించినపుడే సమాజంలో మంచి పేరు సంపాధించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, బాలరాజు, శ్రీనువాసులు, బాస్కర్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**నంద్యాల, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధిః**
నంద్యాల లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.జి రవికృష్ణ ప్రారంభించారు. ఎండల తీ వ్రతను దృష్టిలో వుంచుకొని ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్ర ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు సోమేసుల నాగరాజు, రమణయ్య, చంద్రమోహన్, మేడం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పదవి ముగిసిన కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మానం..



**ఆళ్లగడ్డ, మార్చి 22, ప్రభాతవార్తః**
ఆళ్లగడ్డ మున్సిపల్ కౌన్సిలర్ల ఐదేళ్ళ పదవికాలం మార్చి 17తో విజయవంతంగా ముగిసింది. వారి సేవలను గుర్తిస్తు మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ రెండేళ్ళ క్రితం రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ఎన్నో ఒత్తిళ్లు ఎదురైనా ఆళ్లగడ్డలో వైఎస్సార్‌సీపీ పార్టీ నుండి ఏ ఒక్క కౌన్సిలర్ కూడ పార్టీ మారలేదని పార్టీ వెంట ధైర్యంగా నిలబడడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఇతర ప్రాంతాల్లో తమ స్వలాభం కోసం కౌన్సిలర్లు పార్టీలు మారి ఏకంగా మున్సిపల్ చైర్మన్‌లను మార్చేసిన ఘటనలు ఆయన గుర్తుచేశారు. ఆళ్లగడ్డ మాత్రం నాయకులు వైఎస్సార్‌సీపీని నమ్ముకొని పార్టీకి అండగా నిలబడి కౌన్సిలర్ పదవి కాలాన్ని పూర్తిచేయడం గర్వకారణమన్నారు. గత ఐదేళ్ళ కాలంలో కౌన్సిలర్లు చేసిన అద్భుతమైన కృషికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే మున్సిపల్ ఎన్నికలకు కూడ శ్రేణులంతా సమరశంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పదవి ముగిసిన కౌన్సిలర్లను పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిశోర్‌రెడ్డి, విజయ మిల్క్‌డెయిరీ చైర్మన్ ఎస్‌వి జగన్‌మోహన్‌రెడ్డి, మిల్క్ డేయిరీ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, కూలూరు నరసింహారెడ్డి, గొట్లూరు సుధాకర్‌రెడ్డి, అంబటి మహేవ్వర్‌రెడ్డి, మాదం చెన్నయ్య, వైఎస్సార్‌సీపీ మాజీ కౌన్సిలర్లు, నాయకులు,

# తర్తూరులో టెంకాయల వేలం పాటల్లో.. గందరగోళం

: వేలం పాట మధ్యలో డిపాజిట్ చెల్లింపు
: ముందు పాటదారుల్లో అసంత ృప్తి



జూపాడుబంగ్లా, మార్చి 22, ప్రభాతవార్త :
రాయసీమలోనే ప్రసిద్ది చెందిన శ్రీరంగనాథస్వామి తిరుణాల సందర్భంగా టెంకాయల విక్రయం కోసం ఆదివారం టెంకాయల వేలం పాటలు దేవాలయ చైర్మెన్ మందడి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పాటలో పాల్గొనే వారు రూ.10 వేలు ప్రవేశ రుసుం చెల్లించి వేలం పాటల్లో పాల్గొన్నారు. వేలం పాట ప్రారంభం కాక ముందు డిపాజిట్లు చెల్లించి పాటలో పాల్గొనాలనే నిబంధన వుంది. ముందుగా ఐదు మంది రూ.10 వేలు చెల్లించడంతో టెంకాయల వేలం పాట ప్రారంబించారు. అయితే వేలం పాటలు ముమ్మరంగా జరుగుతుండగా గ్రామానికి చెందిన రామ్మోహన్ రెడ్డి పాట మధ్యలో డిపాజిట్ తీసుకోవాలనడంతో కమీటి సభ్యులు ఆయనకు అవకాశం కల్పించారు. దీంతో టెంకాయల వేలం పాటల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందుగా పాటపాడే వారు మధ్యలో డిపాజిట్ ఎలా కట్టించుకుంటారని అసంత ృప్తి వ్యక్తం చేశారు. ముందుగా డిపాజిట్ చెల్లించిన వారు పాట పాడేందుకు విముక్త వ్యక్తం చేశారు. దీంతో టెంకాయల వేలం పాట తక్కువకు పాటపాడారు. ఎట్టకేలకు రామ్మోహన్‌రెడ్డి టెంకాయల వేలం పాటల్లో రూ 4,50 ,000లు పాటపాడి దక్కించుకున్నారు. దీంతో రంగనాధునికి గత యేడాది కంటే ఈ యేడాది రూ.1,45,000లు ఆదాయం తగ్గినట్లైంది. అదే విధంగా కొబ్బెర చిప్పలు రూ.1,80,000లకు ఈశ్వరయ్య పాట పాడి దక్కించుకున్నారు. కొబ్బెర చిప్పల్లో గత యేడాది కంటే ఈ యేడాది రూ 30 వేలు ఆదాయం తగ్గింది. వినుకొండకు చెందిన ఆంజనేయులు రూ. 1,65,000లకు లడ్డూ వేలం పాటపాడి దక్కించుకున్నారు. అయితే ఈ యేడాది లడ్డూ వేలం పాటల్లో రూ.45 వేలు ఆదాయం పెరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విజయ భాష్కరరెడ్డి, లక్ష్మిదేవి, వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు దొరబాబురెడ్డి, నాగార్జున రెడ్డి, కోట్ల నారాయణరెడ్డి, కోట్ల ఆదినారాయణ రెడ్డి, గ్రామ నాయకులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దిగ్విజయంగా.. బాలమేళా వార్షికోత్సవ కార్యక్రమం





నంద్యాల, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధిః
సంఘమిత్ర ఆధ్వర్యంలో జరిగిన బాలమేళా వార్షికోత్స వ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. నగరంలో నిర్వహిస్తున్న 16 ట్యూషన్ సెంటర్లలో విద్యార్థుల ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. సంఘమిత్ర అధ్యక్షులు చిలకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘమిత్ర విద్యార్థుల ఆలనా పాలనతో 40 చెంచుగూడెంలలో 15 సంవత్స రాలుగా మొబైల్ ద్వారా ఉచిత వైద్యసేవలతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసి ఉచితంగా ప్లేట్లు, గ్లాసులు ఫంక్షన్‌లకు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు కంప్యూటర్ శిక్షణ కార్యక్ర మాలతో పాటు 16 మురికివాడల్లో ఉన్నటువంటి ప్రాంతాల్లో ట్యూషన్లు ఏర్పా టుచేసి వారికి విద్యతో పాటు దేశం, ధర్మం, సంస్కృతి సాంప్రదాయాలను నేర్పించడం జరుగుతుందని అందులో భాగమే ఈరోజు బాలమేళా కార్యక్రమని తెలియజేశారు. ఈకార్యక్రమానికి అతిథులుగా డా.లక్ష్మి సౌజన్య, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత గడ్డం ప్రగతి, వంకదారి శివప్రసాద్, దేవన వెంకటరెడ్డి, సంఘమిత్ర కమిటీ సభ్యులు జి వెంకటేశ్వర్లు, మహేశ్వర్‌రెడ్డి, నాగరాజు, అయ్యగారి విజయశ్రీ, వెంకటేశ్వరి, ఆశోక్, సుందర్‌రావు, డా.శ్రవన్, తదితరులు పాల్గొన్నారు.



## నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్సు



నంద్యాల, మార్చి 22
ప్రభాతవార్తప్రతినిధి :
నంద్యాల కలెక్టరు కార్యాలయంలో ప్రజా పిర్యాదుల కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు కలెక్టరు రాజ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమము ఉదయం 9.30 నుండి ప్రారంభము అవుతుందని చెప్పారు. ఈకార్యక్రమానికి జిల్లా స్థాయి అన్ని శాఖల అదికారులందరు హాజరు కావాలని అమె చెప్పారు. ఈ కార్యక్రమముఇక్కడే కాకుండా అన్ని డివిజన్ కేంద్రాల్లో నియోజక మండల కేంద్రాలో కూడా నిర్వహిస్తున్నట్లు అమె చెప్పారు.

## అడవుల రక్షణ ప్రతిఒక్కరి బాధ్యత.. డి ఆర్ ఓ




మహానంది, మార్చి 22, ప్రభాతవార్తః
అడవుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మహానంది డిప్యూటి రేంజ్ అధికారి హైమావతి అన్నారు. ఆదివారం మహానందిలోని అటవీ పర్యావరణ పరిరక్షణ కేంద్రంలో అడవులను రక్షించుకోవడం మరియు అడవి జంతువులను కాపాడుకోవడంపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ అడవులను రక్షించుకోవడం వల్ల వర్షాలు పడి పంటలు పండుతాయని, కాలుష్యం బాగుటుందన్నారు. అలాగే అడవి జంతువులను వేటాడటం నేరమన్నారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ రామకృష్ణ, ఎఫ్‌బిఓలు శ్రీనివాసులు, బాలుడు, బాషా, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

కర్నూలు మున్సి పల్, మార్చి 22, ప్రభాతవార్తః
కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం సోమవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి విశ్వనాథ్ ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి నగరపాలక చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చన్నారు. ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా హెచ్‌టీటీపిఎస్.//.మీకోసం.ఏపీ.జివోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



వెల్దుర్తి, మార్చి 22, ప్రభాతవార్త :
వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని 44వ జాతీయ రహదారిలో బొమ్మిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సుధీర్ అనే యువకుడు గాయపడ్డాడు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న కారు బొమ్మిరెడ్డి పల్లె గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సుధీర్ ను ఢీ కొట్టింది. దీంతో రక్త గాయాలకు గురైన ఇతనిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెల్దుర్తి పోలీసులు విచారిస్తున్నారు

## ఘనంగా శ్రీ వీరభద్రస్వామి, కాళీకాదేవిల కళ్యాణం

ఆస్పరి,మార్చి 22,ప్రభాతవార్త:
మండల పరిదిలోని కైరుప్పల గ్రామంలో శ్రీవీరభద్రస్వామి,శ్రీ కాళీకాదేవిల కళ్యాణ మహోత్సవం ఆలయ ఈవో రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు తదితర పూజా కార్యక్రమం నిర్వహించి స్వామివారి కళ్యాణాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్స వాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు బిటెక్ వీరభద్రి, ఎంపిటిసి చెన్నమ్మ,లక్ష్మి, వరప్రసాద్‌బాబు, వీరేష్‌స్వామి, అంగడి వీరభద్రప్ప, వీరేష్, జీకే వీరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఈ రోడ్లు ఇంతే..ఆదమరిచి ప్రయాణిస్తే ప్రాణాలు హరీ..

- గుంతలమయంగా మారిన రోడ్లు
- ఏళ్లు గడుస్తున్నా రోడ్లు వేయని వైనం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు








హాలహర్వి, మార్చి 22, ప్రభాతవార్త;
అసలే గుంతలమయమైన రహదారులు. ఆపై భారీ వర్షాల నేపథ్యంలో రహదారులు దారుణంగా మారాయి. అడుగుకో గుంత.. వాటిపై వెళ్తే నడుములు విరుగుతాయి. రాళ్ల తేలిన రహదారులు. ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదానికి గురై ఆసుపత్రి పాలు కావాల్సిందే. ఈ రహదారుల్లో ప్రయాణంతో ఒళ్లు హూనమవుతుందని వాపోతున్న ప్రజలు. ఏళ్లు గడుస్తున్నా అధ్వానంగా మారిన రహదారులకు మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు.. ఇది హాలహర్వి మండలంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్ల దుస్థితి. రోడ్లపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. వివరాల్లోకి వెళితే..


మండలంలోని చింతకుంట నుంచి కొక్కరచేడు, బేవినహాల్, సాకిబండ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు పూర్తి స్థాయిలో అధ్వానంగా మారాయి. ఆ రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తుంది. అడుగడుగునా మోకాలు లోతు గుంతలు ఏర్పడ్డాయి. ఆదమరిచి ఈ రోడ్లపై ప్రయాణం చేస్తే ప్రాణాలు గాలిలో కలిసిపోవాల్సిందే. రోడ్లు ఛిద్రమై పదేళ్లు గడుస్తున్నా ప్రజాప్రతినిధులు గానీ, అధికారులు గానీ పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలంలో ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. రోడ్లు ఇలా అధ్వానంగా ఉండడంతో ఆ గ్రామాలకు అత్యవసర సమయంలో 108 వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నిట్రవట్టి గ్రామం నుంచి విరుపాపురంకు వెళ్లే రోడ్డు, గూళ్యం నుంచి సిద్ధాపురం, బల్లూరు గ్రామాలకు వెళ్లే రోడ్ల పరిస్థితి కూడా ఇలానే ఉంది. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# నందివర్గంలో రూ. 75 లక్షల ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభం




బనగానపల్లె, మార్చి 22 ప్రభాతవార్త:
బనగానపల్లె మండలంలోని నందివర్గం గ్రామంలో ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ (ఓహెచ్ఎస్ఆర్)ను రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం ప్రారంభించారు. దాదాపు రూ. 74.70 లక్షల వ్యయంతో 100 కిలోలీటర్ల సామర్థంతో నిర్మించిన ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ గ్రామ ప్రజలకు ఉపయుక్తంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. అనంతరం మంత్రి నందివర్గంలోని ఎస్సీ కాలనీలో రూ. 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన మంత్రికి స్థానిక కూటమి పార్టీ నాయకులు ఉమామహేశ్వరరావు , కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజు ఎమ్మార్వో బత్తుల నారాయణరెడ్డి డిప్యూటీ తాసిల్దార్ బాలాంజనేయులు ఆర్డబ్ల్యూఎస్ డీఈ మధుసూదన్ గుప్త ఆర్డబ్ల్యూఎస్ సాయి కృష్ణ ఈవో బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి రూరల్ సీఐ మంజునాథరెడ్డి ఎస్సై భూపాలుడు పోలీసులు పంచాయతీ సెక్రెటరీలు వీఆర్వోలు కరెంటు ఏఈ గజ్జప్ప అన్ని శాఖల అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు అనంతరం మంత్రి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# సీఎం సహాయక నిధి.. పేదలకు ఆసరా..



ఆదోని మార్చి 22 ప్రభాతవార్త :
సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతో ఆసరా అని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయకుడు అన్నారు.ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదోని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాలు మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు చెక్కులు పంపిణీ చేశారు . ఆదోని నియోజకవర్గానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు 12,63,680 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీమార్ఫ్ ) చెక్కులు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అందించారు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 18 నెలల్లో ఆదోని నియోజకవర్గంలో మొత్తం 519 మంది లబ్ధిదారులకు సుమారు రూ.1,85,63,758 కోట్లు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించబడినట్లు తెలిపారు. ఇక మనకు రావాల్సిన చెక్కులు 267 మందికి రావాలి అని చెప్పారు. ఇంకా మరిన్ని అర్హులైన వారికి సహాయం అందించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఆర్థికంగా బలహీన వర్గాలకు ఆసుపత్రి చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని, పేద ప్రజల ప్రాణాలను కాపాడే సంక్షేమ చర్యగా ప్రభుత్వం దీనిని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, బాధితులు పాల్గొన్నారు.

# నందవరం చౌడేశ్వరి అమ్మవారి.. జ్యోతి మహోత్సవాలు

: జ్యోతి మహోత్స వాల్లో కాటకసాని జయమ్మ ప్రత్యేక పూజలు



బనగానపల్లె, మార్చి 22 ప్రభాత వార్త :
మండలంలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్స వాలు ఈ నెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు అర్చకులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ జ్యోతి మహోత్స వాల సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

## తైక్వాండో బెల్ట్ పోటీలను ప్రారంభించిన డాక్టర్. శంకర్ శర్మ



కర్నూలు సీటీ మార్చి 22 ప్రభాతవార్త :
కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కిడ్స్ వరల్డ్ పార్క్ లో ఈపోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్. శంకర్ శర్మ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మార్షల్ ఆర్ట్స్ లో యోగా, ధ్యానం, ప్రాణాయామం ఉంటుందని దీని వల్ల విద్యార్థులకు ఎంతో మేలన్నారు. ప్రాణాయమం వల్ల ఏకాగ్రత ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకోవడం భాదకరం అన్నారు. ప్రతికూల పరిస్థితులను విద్యార్థులు ఎదుర్కోవాలంటే క్రీడల్లో పాల్గొనాలని డాక్టర్. శంకర్ శర్మ సూచించారు. దీంతో ఓటమిని తట్టుకునే శక్తి వస్తుందన్నారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ పేద క్రీడాకారులకు తైక్వాండో కిట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో తైక్వాండో శిక్షకులు వెంకటేశ్వర్లు, టీ. తేజ పాల్గొన్నారు.

## ఆలోచించండి... బాధ్యతాయుతమైన పౌరుల్లారా..!





కర్నూలు మున్సి పల్, మార్చి 22, ప్రభాతవార్తః
ప్రస్తుత ఆర్థికసంవత్ స రం ఈనెల 31తో ముగియనున్న నేపథ్యంలో ఆస్తిపన్ను వసూళ్లను నగరపాలక సంస్థ వేగవంతం చేసింది. పన్నుదారులకు ఊరటనిస్తు వడ్డీపై 50 శాతం రాయితీ అందిస్తున్నందున పన్నుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా విస్తృత ప్రచారం ప్రారంభించింది. ఆదివారం నగరవ్యాప్తంగా కూడళ్లల్లో ఆలోచించండి బాధ్యతాయుతమైన పౌరులా ్లరా అనే సందేశంతో ఫ్లెక్సిలు ఏర్పాటుచేసి విస్తృతమైన ప్రచారం చేపట్టింది, మీ ఎంపిక మీ భవిష్యత్తు అంటూ నగరాభివృద్ధిలో భాగస్వామ్యమా లేదా సమాజంలో అగౌరవమా అంటూ అలోచింపజేసే సందేశాలను ఇస్తున్నారు. ప్రజలు బాధ్యతాయుత పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ పి విశ్వనాథ్ కోరుతున్నారు.

## పేకాట స్థావరం పై ఇస్వి పోలీసులు దాడి.

ఆదోని క్రైమ్ మార్చ్22, ప్రభాతవార్త :
ఆదోని మండలం ఇస్వి కోడలో పేకాట రాయుళ్ల అరెస్ట్ 7మందినీ అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి సుమారు 17 వేల రూపాయలు నగదు, 6 బైకులు, 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న వీరి పై ఏపీ గ్యాంబ్లింగ్ యాక్ట్ కేసు నమోదు చేసినట్టు ఇస్వి ఎస్సై మహేష్ తెలిపిపారు.

## రౌడీ షీటర్లు పద్ధతి మార్చుకుని బతకాలి

- అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తాం
- దేవనకొండ సీఐ వేణుగోపాల్



దేవనకొండ, మార్చి 22, ప్రభాతవార్త;
దేవనకొండ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు పద్ధతి మార్చుకుని సత్ప్రవర్తనతో మెలగాలని, అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని దేవనకొండ సీఐ వేణుగోపాల్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో మండలంలోని రౌడీషీటర్లను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రౌడీ షీటర్ల నడవడికలను ఎప్పటికప్పుడు పోలీసులు గమనిస్తూ ఉంటారన్నారు. పద్ధతి మార్చుకుని బతకాలని సూచించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినా, అల్లర్లు, గొడవలు సృష్టించేందుకు ప్రయత్నించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.